RNI APTEL/25/A0798

# టుడే విదుర

జాతీయ తెలుగు దిన పత్రిక

https://www.todayvidhura.com/

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సంపుటి : 1 సంచిక:56 16-8-2025 శనివారం ఎడిటర్ :మర్రి పవీణ్ పేజీలు : 8 వెల 4 /-

## దేశ రక్షణకు సుదర్శనచక్రం



న్యూఢిల్లీ,ఆగస్టు 15(టుడే విదుర): దేశంపై శత్రువుల దాడులను తిప్పికొట్టేందుకు, తిరిగి దాడులు చేసేందుకు సుదర్శన చక్రం పేరుతో దుర్భేద్యమైన ఆధునిక రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ప్రధాని నరేంద్రమోదీ ప్రకటించారు. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో ఏర్పా టు చేసే సుదర్శనచక్రం వంటి శక్తివంతమైన డ్రోమ్ లాంటి ఈ ఆయుధ వ్యవస్థ.. భారత ప్రజలను కాపాడుతుందని తెలిపారు. సరిహద్దుల్లో అక్రమ వలసలు, చొరబాట్ల వల్ల ఏర్పడుతున్న జాతీయ భద్రతా సవాళ్లను ఎదుర్కొనేందుకు ఉన్నతస్థాయి వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రధాని పలు కీలక ప్రకటనలు చేశారు. దేశంలో 2047కల్లా అణు ఇంధన సామర్థ్యం పెరుగుతుందని, దాదాపు పది అణు రియాక్టర్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. గత 50, 60 ఏళ్ల క్రితం దేశంలో సెమీ కండక్టర్ ఫ్యాక్టరీలను నెలకొల్పకుండా అడ్డుకున్నారని, ఇప్పుడు యుద్ధప్రాతిపదికన సెమీ కండక్టర్ ఫ్యాక్టరీలను నెలకొల్పుతామన్నారు. ఈ ఏడాది చివరికల్లా దేశం మేడ్ ఇన్ ఇండియా చిప్‌ను తయారు చేస్తుందని తెలిపారు. ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించేందుకు వీలుగా పెద్ద ఎత్తున సముద్ర మథనం జరిపి సహజ వనరులను తవ్వి తీస్తామన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనను ప్రవేశపెడతామని, తద్వారా వచ్చే రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామన్నారు. ఈ పథకం కింద ప్రైవేటు రంగంలో ఉద్యోగం సంపాదించిన ప్రతి ఒక్కరికీ నెలకు రూ.15 వేలు చెల్లిస్తామని తెలిపారు.

## మహిళల ఉచిత ప్రయాణానికి రైట్ రైట్

### ఫ్రీ బస్సుల్లో ఎక్కడికైనా ప్రయాణించండి
### మహిళల చేతికి త్వరలోనే స్టీరింగ్ ఇస్తా
### లేడీ కండక్టర్లను నియమించిందీ నేనే
### ఇకపై కొనేవన్నీ విద్యుత్ బస్సులే
### మహిళలు సులభంగా నడపవచ్చు: బాబు





అమరావతి, ఆగస్టు 15(టుడే విదుర): రాష్ట్రంలోని ఆడబిడ్డలు ఇకనుంచి జీరో ఫేర్ టికెట్‌తో ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడ బస్టాండ్‌లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం 'స్త్రీ శక్తి' ని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఉండవల్లి గుహల నుంచి విజయవాడ బస్టాండ్ వరకూ మహిళలతో కలిసి వారంతా ప్రయాణించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు రాష్ట్ర మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం లభించిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని 2.62కోట్ల మంది మహిళలు లబ్ధి పొందే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళా కండక్టర్లను గతంలో తానే నియమించానని, త్వరలో మహిళా డ్రైవర్లు కూడా రాబోతున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో కొనేవన్నీ విద్యుత్ బస్సులేనని, మహిళలు ఆ బస్సుల్ని సులభంగా నడపవచ్చన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. రం." అని లోకేశ్ సూచించారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి ఆసక్తికర కామెంట్స్.. నాకు ఆ రాజకీయం తెలియదు



అనంతపురంఆగస్టు 15(టుడే విదుర): "రైతు కుటుంబం నుంచి వచ్చిన నాకు అభివృద్ధి తప్ప రాజకీయాలు చేయడం తెలియదు. సీఎం చంద్రబాబు ఆశీర్వాదం, మా యువనేత లోకేశ్ సహకారంతో ఎమ్మెల్యే అయ్యానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. నేను వచ్చినప్పటి నుంచి కుట్రలు చేస్తున్నారు. మళ్లీ నాకే ఎక్కడ టిక్కెట్ ఇస్తారోనన్న భయంతో పార్టీ లైన్‌లో ఉన్న మరో నాయకుడు బురద చల్లుతున్నారు. ఎంతటి సీనియర్లు అయినా క్రమశిక్షణ తప్పితే చర్యలు ఖాయం. నేను తప్పుచేయను. చేస్తే తలవంచుతాను. పార్టీ నిర్ణయమే నాకు శిరోధార్యం. నగరంలో ఏడాది కాలంలో రూ.122 కోట్లతో అభివృద్ధి చేశాను. రూ.750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం డీపీఆర్ పంపాము.

## ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితమే.. స్వాతంత్ర్యం : బాలకృష్ణ




హిందూపురంఆగస్టు 15(టుడే విదుర) :హిందూపురం లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనం ఈరోజు ఊపిరి పీల్చుకుంటున్నామంటే ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితమే మనకి స్వాతంత్ర్యం వచ్చింది అన్నారు.. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం.. అందులో పూజారిగా మాత్రమే నేను వ్యవహరిస్తాను. గతంలో మా నాన్న ఎన్టీఆర్ ఇక్కడి నుంచి ప్రాతినిథ్యం వహించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తాను. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తాను అన్నారు.

## ఆర్‌టిసి బస్సులో సిఎం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, లోకేశ్



అమరావతి ఆగస్టు 15(టుడే విదుర): ఏపి సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లు శుక్రవారం ఆర్‌టిసి బస్సులో ప్రయాణించారు. నేడు స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభించనున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఉండవల్లి గుహల నుండి తాడేపల్లి, కనకదుర్గ వారధి మీదుగా విజయవాడ సిటీ టెర్మినల్ వరకు బస్సులో చంద్రబాబునాయుడు, పవన్, లోకేశ్‌లు వెళ్లారు.

## డబుల్ ఇంజన్ సర్కారుతో..
## చీకటి నుంచి వెలుగు వైపు



గుంటూరు,ఆగస్టు 15(టుడే విదుర): డబుల్ ఇంజన్ సర్కారుతో రాష్ట్రం చీకటి నుంచి వెలుగు వైపు తొలి అడుగు వేసిందని మంత్రి లోకేశ్ అన్నారు. 'ఒక రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. అందుకు అనుగుణంగానే రాష్ట్రం నలుమూలలకూ వివిధ రకాల పరిశ్రమలు రప్పిస్తున్నాం..' అని తెలిపారు. గుంటూరులోని పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రసంగిస్తూ.. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ దిశగా ఆర్సెలార్ మిట్టల్, ఏఎన్ఎసఆర్, సత్వ వంటి ప్రముఖ కంపెనీలను రాష్ట్రానికి రప్పించామన్నారు. 2019 నుంచి 2024 వరకూ ఆంధ్రప్రదేశ్‌లో చీకటి రోజులు చూశామని.. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కి నెట్టిందని ఆవేదన వ్యక్తంచేశారు. '2024 ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పుతో చరిత్ర సృష్టించారు. 94 శాతం స్ట్రైక్ రేట్, 164 సీట్లలో ఎన్డీయేను గెలిపించి రికార్డులు బద్దలు కొట్టి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవనన్న కలిసి సుపరిపాలనలో తొలి అడుగు వేశారు' అని చెప్పారు.

## కూటమి 15 ఏళ్లు కొనసాగాలి
## అప్పుడే రాష్ట్రాభివృద్ధి: పవన్ కల్యాణ్



కాకినాడ,ఆగస్టు 15(టుడే విదుర): కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సుస్థిరపాలన సాధ్యమని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే మరో పదిహేనేళ్లు కూటమి ప్రభుత్వమే కొనసాగాలన్నారు. అంతేగానీ తామేదో పదవులు అనుభవించడం కోసం అధికారం కోరడం లేదని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే.. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామన్నారు. శుక్రవారం కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. రాష్ట్రంలో 2019 నుంచి 2024 మ?ధ్య బ్రిటిషర్ల తరహాలో రాష్ట్రాన్ని అప్పటి పాలకులు కంబంధ హస్తాల్లో బంధించారని విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో ఆ చీకటి రోజులను ఎదుర్కొని అధికారంలోకి వచ్చామన్నారు. నాడు విభజించు-పాలించు పద్ధతిలో పాలన సాగితే.. తమ ప్రభుత్వం 'కలిసి ఉందాం.. కలిసి పాలన చేద్దాం' అనే తరహాలో పాలన సాగిస్తోందని తెలిపారు. అభివృద్ధి జరగాలన్నా, పెట్టుబడులు రావాలన్నా శాంతిభద్రతలు ముఖ్యమని స్పష్టం చేశారు. జాతీయ ప్రతిపక్ష నాయకులు ఓడిపోతే ఓట్ల చోరీ అంటారని, గెలిచినప్పుడు వారికవి కనిపించవని ధ్వజమెత్తారు. వైసీపీ 2019లో విజయం సాధించినప్పుడు ఏమీ మాట్లాడలేదని, 2024లో ఓటమిపాలైనప్పుడు మాత్రం ఈవీఎంలలో లోపాలు కనిపించడం ఆశ్చర్యంగా ఉందన్నారు.

# టుడే వినోదం

## 50 ఏళ్ళ 'షోలే'..
### తెలుగు రాష్ట్రాల్లో ఎన్నాళ్లు ఆడిందో తెలుసా!



షోలే' కంటే ముందు, తరువాత ఎన్నెన్నో సూపర్ డూపర్ హిట్స్ వచ్చాయి... 'షోలే'ను మించిన హిట్స్ నూ జనం చూశారు... అయినా 'షోలే' సినిమాకే స్పెషల్ గా ఫ్యాన్స్ ఉండడం విశేషం! అంతటి స్పెషాలిటీని సొంతం చేసుకున్న 'షోలే' ఆగస్టు 15తో యాభై ఏళ్ళు పూర్తి చేసుకుంటోంది... దాంతో 'షోలే' ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు...%రమేశ్ షిప్పీ దర్శకత్వంలో ఆయన తండ్రి జి.పి. షిప్పీ నిర్మించిన షోలే 1975 ఆగస్టు 15న విడుదలయింది. ఈ యేడాదితో యాభై ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న 'షోలే' సినిమాను ఇటీవలే 4కే టెక్నాలజీతో రూపొందించారు. అందులో డైరెక్టర్స్ కట్ ప్రకారం విలన్ చివరలో చనిపోతాడు. ఆ వర్షన్ కే మోడరన్ టెక్నాలజీ హంగులు అద్దారు. ఈ మధ్యే 4కేలోకి అనుసంధానం చేసిన 'షోలే'ను ఇటలీలో ప్రదర్శించారు. 3 గంటల 24 నిమిషాల డైరెక్టర్స్ కట్ ను ఈ యేడాది సెప్టెంబర్ 6న టొరంటో ఇంటర్నేషనల్ ఫిలిమ్ ఫెస్టివల్ లో ప్రదర్శించనున్నారు. దాంతో డైరెక్టర్స్ కట్ ను చూడాలని 'షోలే' చిత్రాభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే 70 ఎమ్.ఎమ్., 35 ఎమ్.ఎమ్., సినిమాస్కోప్, 3డి వంటి వర్షన్స్ తో ప్రేక్షకులను అలరించిన 'షోలే' ఇప్పుడు 4కే లోనూ కనువిందు చేయనుంది. అయితే ఈ వర్షన్ ను మన దేశంలో ఎప్పుడు విడుదల చేస్తారో ఇంకా మేకర్స్ నిర్ణయించలేదు. అందువల్ల ప్రస్తుతం లభ్యమవుతున్న సినిమానే తిలకిస్తూ 'షోలే' అభిమానులు ఆనందించడం గమనార్హం!.యాభై ఏళ్ళ క్రితం 'షోలే' విడుదలైనప్పటికే భక్తిరస చిత్రం 'జై సంతోషిమా' రిలీజై విజయవిహారం చేస్తోంది. దాంతో 'షోలే' వంటి యాక్షన్ మూవీవైపు ఎవరూ అంతగా దృష్టి సారించలేదు. మెల్లగా ఆర్డీ బర్మన్ స్వరాల్లో రూపొందిన 'షోలే' గీతాలు అలరిస్తూ ఉండడంతో ఈ సినిమా టాక్ స్ప్రెడ్ అయింది. అంతకు ముందు 'షోలే'ను చూసి ఎంతోమంది పెదవి విరిచారు. ఫ్లాప్ అనీ ప్రచారం చేశారు... రెండు వారాలయిన తరువాత అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతూ 'షోలే' ఆడుతున్న థియేటర్లన్నిటా 'హౌస్ ఫుల్' బోర్డ్స్ కనిపించసాగాయి. ముంబైలోని మినర్వా థియేటర్ లో ఈ సినిమా ఏక ధాటిగా మూడేళ్ళు ప్రదర్శితమయింది. తరువాత మరో రెండేళ్ళు ఒక్క ఆటతో రంజింప చేసింది. ధర్మేంద్ర సంజీవ్ కుమార్ హేమమాలిని అమితాబ్ బచ్చన్ , జయబాధురి, అంజాద్ ఖాన్ నటించిన 'షోలే'లోని చిన్నాచితకా పాత్రలు సైతం జనం మదిలో తిష్ట వేసుకోవడం విశేషం!



## రేవంత్ రెడ్డిని కలిసిన సింగర్ రాహుల్ సిప్లిగంజ్




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సింగర్ రాహుల్ సిప్లిగంజ్ కలిశాడు. బోనాల పండుగ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ?1 కోటి నగదు బహుమతికి కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సత్కారంతో తన బాధ్యత మరింత పెరిగిందని... దానికి తగినట్టుగా మరింత కృషి చేస్తానంటూ చెప్పుకొచ్చాడు రాహుల్.%ఓల్డ్ సిటీ నుంచి వచ్చిన రాహుల్ సిప్లిగంజ్.. తొలుత ప్రైవేట్ ఆల్బమ్స్ తో ఫేమస్ అయ్యాడు. ఆ తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చిన అతడు.. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఆర్ఆర్ఆర్ సినిమాలో 'నాటు నాటు' పాట ఆస్కార్ అవార్డు సాధించింది. అంతేకాక ఈ పాట పాడిన రాహుల్ పై ప్రశంసల వర్షం కురిసింది. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి, రాహుల్‌కి 10 లక్షల నగదు బహుమతి ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ?1 కోటి ఇస్తామని హామీ ఇచ్చారు.ఇటీవల జరిగిన గద్దర్ అవార్డుల కార్యక్రమంలో రాహుల్‌ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ సీఎం రేవంత్ రెడ్డి.. తనకు తగిన బహుమతి ఇవ్వాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరారు. ఇదే క్రమంలో బోనాల సందర్భంగా ?1 కోటి నగదు బహుమతిని ప్రకటించి, తను ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.

## ఇండస్ట్రీలో ఎవరి కుంపటి వారిదే




సైమా' బృందం నిర్వహించిన కార్యక్రమంలో నిర్మాత అల్లు అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఎవరి కుంపటి వారిదేనన్నారని అన్నారు. జాతీయ అవార్డులకు ఎంపికైన వారిని సత్కరించకపోవడంపై అయన మాట్లాడుతూ "ఈ ఏడాది జాతీయ పురస్కారాల్లో తెలుగు సినిమాలకు ఏడు అవార్డులొచ్చాయి. 'సైమా' స్పందించి, జాతీయ అవార్డు విజేతలను సత్కరించడం అభినందనీయం. తెలుగు సినిమాకు ఇన్ని అవార్డులు వచ్చినా మన పరిశ్రమ స్పందించలేదు. జాతీయ అవార్డులను ఒక పండుగగా నిర్వహించుకోవాలి. ఇక్కడ అలా జరగడం లేదు. ఇండస్ట్రీలో ఎవరి కుంపటి వారిదే. అందుకే ఎలాంటి మంచి పనులు చేయలేకపోతున్నాం' అని అన్నారు.

## టైమ్ గురించి చెబితే.. నీ డబ్బేం కాదుగా అంటారు.




ప్రవీణ్ కంద్రేగులదర్శకత్వంలో తెరకెక్కిన 'పరదా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు మలయాళ బ్యూటీ అనుపమా పరమేశ్వరన్ ఆగస్ట్ 22న ఈ సినిమా విడుదల కానుంది. ఈ ఏపథ్యంలో ఆమె ప్రమోషన్స్‌తో బిజీ అయ్యారు. వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు.%సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. కొన్ని సందర్భాల్లో హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు ఎన్నో ఎదురయ్యాయి వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరుఅంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నిస్తే యాటిట్యూడ్ ఉందని అంటారు. గతంలో ఇలాంటివి నేను ఎన్నో చూశాను. ఉదయం 7 గంటలకు రెడీ అయితే.. 9.30 వరకు చిత్రీకరణ మొదలుకాదు. కో స్టార్స్ లేట్‌గా వస్తారని తెలిసినా నేను మాత్రం ఏడు గంటలకు రెడీగా ఉండాలి. వాళ్ల కోసం గంటన్నర ఎదురుచూడాలి. ఇదే విషయాన్ని టీమ్‌ను అడిగితే పొగరు ఎక్కువైంది అని అంటారు. అలా నన్ను కొందరు అన్నారు. అలా అన్న ప్రతిసారీ ఎంతో బాధపడ్డా. ఇప్పుడు అసలు ఆ తరమా మాటల్ని పట్టించుకోవడం మానేశాను. చాలా మారాను. ఆ గంటన్నరలో సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించుకోవచ్చు. ఇదే విషయం దర్శకనిర్మాతలతో చెబితే 'డబ్బు పెట్టేది మేము నీకెందుకు' అంటారు. ఒకవేళ ఇదే విషయం హీరోలు చెబితే వాళ్లకు ఇలాంటి సమాధానం చెప్పరు. ఇండస్ట్రీలో మాత్రమే కాదు.. బయట కూడా ఇదే పరిస్థితి ఉంది. మహిళలను ఇలానే చూస్తారు' అని అనుపమ పరమేశ్వరన్ అన్నారు. పరదాతోపాటు బైసన్, కిష్కిందపురి చిత్రాల్లో నటిస్తోంది అనుపమ.

## లక్ష ఇస్తారనుకుంటే.. చిరంజీవి కోటి ఇచ్చారు




నా కష్టం పగవాడికి కూడా రాకూడదు తమిళ సినీ నటుడు పొన్నాంబళం ఇటీవల ఓ ఛానల్‌లో మాట్లాడుతూ తన ఆవేదన వెలిబుచ్చడంతో పాటు, చిరంజీవి చేసిన సాయాన్ని గురించి చెప్పిన విషయం తెలిసిందే. రెండు కిడ్నీలు దెబ్బతిని మూడేండ్లుగా డయాలసిస్ చేయించుకుంటున్న ఆయన ఇటీవల ఓ ఛానల్‌తో మాట్లాడుతూ పై విధంగా వ్యాఖ్యానిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. డయాలసిస్ జరిగే సమయంలో రెండు సార్లు సూదులతో రక్తం తీసి, ఆ తర్వాత డయాలసిస్ చేస్తున్నారు. ఇలా ఇప్పటివరకు దాదాపు 750 మార్లు సూదులు వేయించుకున్నా గత నాలుగేళ్ళుగా ఈ తంతు జరుగుతోంది. ఇలాంటి కష్టం పగవాడికి కూడా రాకూడదు అన్నారు.%అయితే.. కిడ్నీ మార్పిడి చికిత్స చేయించుకునేందుకు ఎంతగానో కష్టపడ్డాను. నాకు పునర్జన్మనిచ్చింది మాత్రం మెగాస్టార్ చిరంజీవి ఆయనే నాకు భారీగా సాయం చేశారు. నాకు కిడ్నీ సమస్య వచ్చిన సమయంలో . ఎవరైనా హెల్ప్ చేస్తారని చూస్తున్నా అప్పుడే చిరంజీవి గుర్తుకు రావడంతో.. నా మిత్రుడి వద్ద నంబర్ తీసుకుని అన్నయ్యకు నా అనారోగ్యం గురించి మెసేజ్ పెట్టాను. అది చూసిన వెంటనే అన్నయ్య ఫోన్ చేశారు. హైదరాబాద్ వస్తారా అని అడిగారు. కష్టమని చెప్పడంతో వెంటనే చెన్నైలోని అపోలో ఆస్పత్రి నుంచి నీకు ఫోన్ వస్తుంది. అక్కడికి వెళ్లి అడ్మిట్ అవ్వమని చెప్పారు. ఆయన చెప్పినట్లుగానే అక్కడి వెళ్లగా, ఎంట్రీ ఫీజు కూడా లేకుండా నన్ను అడ్మిట్ చేసుకున్నారు. ట్రీట్‌మేంట్ అయినా మొత్తం ఖర్చు రూ.40 లక్షలను ఆయనే భరించారు.

## టెంప్ట్ చేసే.. ఎలా ఎలా వీడియో సాంగ్ రిలీజ్




కుర్రకారును టార్గెట్ చేస్తూ పూర్తిగా బోల్డ్ జానర్‌లో తెరకెక్కిన రొమాంటిక్ కామెడీ చిత్రం వర్జిన్ బాయ్స్ . జూలైలో థియేటర్లలోకి వచ్చి అంతగా జనాధరణ పొందలేక పోయిన ఈ చిత్రం ఈ శుక్రవారం నుంచి డిజిటల్ స్ట్రీమింగ్‌కు కూడా వచ్చేసింది. సమాజంలో యువతీ యువకుల మధ్య ఉన్న ఆధునిక రిలేషన్‌షిప్స్ నేపథ్యంగా ఈ సినిమాను ఔట్ అండ్ ఔట్ బోల్డ్ అండ్ రొమాంటిక్‌గా చిత్రీకరించారు. దయానంద్ ఈ మూవీకి దర్శకత్వం వహించగా, రాజా దరపునేని నిర్మించారు. గీతానంద్ మిత్రాశర్మ (, శ్రీహన్, బిగ్‌బాస్ విజేత కౌశల్ ప్రధాన పాత్రల్లో నటించారు.

